

COUNCIL FOR GREEN REVOLUTION

కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్ ఆధ్వర్యంలో

# హరిత గ్రామం

"పల్లెటూర్లే ప్రపంచానికి ప్రాణం పోసేది"

## హరిత గ్రామం

పచ్చని వృక్ష సంపద, వృక్షాలు ఆధారంగా జీవించే జీవ వైవిధ్యసంపద, వృక్షాల ఆధారంగా కురిసే వర్షాలు వలన జలాశయాల సంపద, ఆ జలాశయాల ఆధారంగా జీవించే మత్స్య సంపద, పశుసంపద, ఇవన్నీ కలిపితే పల్లె సంపద. ఆ సంపదతోనే పల్లెలు అత్యంత రమణీయంగా, ఆహ్లాదంగా ఉండేది. అలాంటి సొగసైన పల్లెలు మన కళ్లముందే కనుమరుగవుతున్నాయి.

ఎందుకంటే పల్లె అందాలన్నీ పచ్చదనంతోనే ముడిపడి ఉంటాయి.

- పవిత్ర వనం (దేవాలయం)
- అక్షర వనం (పాఠశాల ప్రాంగణంలో)
- ఇంటి తోట (ఇంటి ప్రాంగణం)
- విత్తన నిధి (మహిళా సంఘాలు)
- హరిత వీధి (వీధులు, రహదారులు, చెరువుగట్లపైన)
- విత్తన బంతులు (గుట్టల పైన)
- స్మృతి వనం (పెద్దల జ్ఞాపకార్థం)
- రైతు వనం (రైతుల పొలాలలో)
- గ్రామ పంచాయితీ వనం (గ్రామ-సచివాలయం, అంగన్‌వాడీ, మొ॥)

## దేవాలయంలో పవిత్ర వృక్షాలు

భారతీయ సంస్కృతి సంప్రదాయంలో దేవాలయాలకు పెద్ద పీట వేసారు. ప్రతిగ్రామంలో దేవాలయాలు తప్పనిసరిగా ఉంటాయి. అయా దేవాలయాలకు సంబంధించిన మొక్కలతో పాటు, పంచమహావృక్షాలు, నక్షత్ర వనం, నవగ్రహ వనం మరియు పూజకు ఉపయోగపడే పూల పండ్ల మొక్కలను నాటుకొనవలయును. ఈ కార్యక్రమం గ్రామంలోని పెద్దలచే నిర్వహించబడితే వారు వాటిని నిత్యం పర్యవేక్షించి సంరక్షిస్తారు.



**నాటవలసిన మొక్కలు :**

**పంచ మహా వృక్షాలు** : 1.జమ్మి 2.మారేడు 3.రావి 4.వేప 5.జువ్వి

**నవగ్రహ వృక్షాలు** : 1.తెల్లజిల్లేడు - సూర్య 2.మోదుగ - చంద్ర 3.రావి - గురు 4.మేడి - శుక్ర 5.ఉత్తరేణి - బుధ 6.నల్లసంద్ర - మంగళ 7.జమ్మి - శని 8.గరిక గడ్డి - రాహు 9.దర్భ గడ్డి - కేతు

**గణపతి పూజా పత్రాలు** : మాచపత్రి, వాకుడు, మారేడు, గరిక, ఉమ్మెత్త, రేగు, ఉత్తరేణి, తులసి, మామిడి, గన్నేరు, విష్ణుక్రాంతము, దానిమ్మ, మరువము, దేవదారు, వావిలి, జాజి, జమ్మి, రావి, తెల్లమద్ది, జిల్లేడు, వెలగ

## నక్షత్ర వనం

| నక్షత్రం పేరు | చెట్టు పేరు | నక్షత్రం పేరు | చెట్టు పేరు | నక్షత్రం పేరు | చెట్టు పేరు | నక్షత్రం పేరు | చెట్టు పేరు |
|---|---|---|---|---|---|---|---|
| 1. అశ్విని | అడ్డసరము | 8. పుష్యమి | పిప్పలి | 15. స్వాతి | మద్ది | 22. శ్రావణం | జిల్లేడు |
| 2. భరణి | దేవదారు | 9. ఆశ్లేష | నాగకేసరి | 16. విశాఖ | నాగలింగ | 23. ధనిష్ఠ | జమ్మి |
| 3. కృత్తిక | మేడి | 10. మఖ | మర్రి | 17. అనురాధ | బొగడ | 24. శతభిష | అరటి |
| 4. రోహిణి | అల్లనేరేడు | 11. పుబ్బ | మోదుగ | 18. జ్యేష్ఠ | విషముష్ఠి | 25. పూర్వాభాద్ర | మామిడి |
| 5. మృగశిర | సంద్ర | 12. ఉత్తర | జువ్వి | 19. మూల | వేగిస | 26. ఉత్తరాభాద్ర | వేప |
| 6. ఆరుద్ర | రావి | 13. హస్త | కుంకుడు | 20. పూర్వాషాడ | నిమ్మ | 27. రేవతి | ఇప్ప |
| 7. పునర్వసు | వెదురు | 14. చిత్త | తిడి | 21. ఉత్తరాషాడ | పనస | | |

## ఇంటింటికి కావలసిన మొక్కలు :

పూర్వం మనగ్రామాలలోని ప్రతి ఇల్లు ఒక నందన వనంలా ఉండేది. ఇంటి ఆవరణలో నాటుకునే మొక్కల వలన వారికి కావలసిన పోషకాహారాలు అందటమే కాకుండా ఎంతో ఆహ్లాదకరంగా పూలచెట్లు కనువిందు చేసేవి. పచ్చని చెట్ల మధ్య ఉన్న ఇంటిలోని వారికి ప్రాణ వాయువు పుష్కలంగా దొరుకుతుంది. దానితో వారు ఎంతో ఆరోగ్యంగా ఉంటారు.



**ఈ కార్యక్రమ నిర్వహణ బాధ్యత :** కుటుంబ సభ్యులు

**నాటవలసిన మొక్కలు :**

1) కొబ్బరి 2) అరటి 3) మామిడి 4) సపోట 5) జామ 6) నిమ్మ 7) కరివేపాకు 8) మునగ 9) బాదం 10) వేప 11) పూల మొక్కలు ( గులాబి, మందార, గన్నేరు, పారిజాతం, నందివర్ధనం, మల్లె) 12) గోరింటాకు 13) ఉసిరి

## వీధులలో నీడ మొక్కలు

ఆధునిక గ్రామాలు పచ్చదనాన్ని కోల్పోయి కాంక్రీటు వనాల్లా మారిపోతున్నాయి. అభివృద్ధి పేరుతో రోడ్ల మరమత్తులకు నిర్లాక్షిణ్యంగా 100ఏళ్ల నాటి చెట్లను నరికివేస్తున్నారు. గ్రామాలలో తిరిగి ఆ హరిత వైభవాన్ని తేవడమే ఈ ప్రయత్నం. వీధులతో పాటు చెరువు గట్లపైన, గ్రామ రహదారికి ఇరువైపులా కూడా మొక్కలు నాటడం.



**ఈ కార్యక్రమ నిర్వహణ బాధ్యత :**

గ్రామంలోని యువకులు, యువ జన సంఘాలు.

నీరు పోయడం, రక్షణ ఏర్పాటు చేయడం.

**నాటవలసిన మొక్కలు :**

1) వేప 2) రావి (రచ్చబండ) 3) బాదం 4) ఆకాశమల్లె 5) పొగడ 6) సిరి 7) వాటర్ ఆపిల్ 8) కానుగ 9) ఏడాకులపాల 10) మహాగని 11) గుల్‌మొహర్ 12) పెల్టోఫామ్ 13) అశోక 14) నేరేడు



## స్మృతి వనం

"జాతస్య మరణం ధృవం" పుట్టిన ప్రతి ప్రాణి గిట్టక మానదు. కానీ చనిపోయిన వారి కర్మకాండలు మాత్రం ఒక మనుషులే నిర్వహిస్తారు. దివంగత మన ఆత్మీయులు పేరిట చేసే ఎన్నో దాన ధర్మాలలో మొక్కలు నాటడం కూడా ప్రధానమైనది. అలా వారి పేరుపైన నాటిన మొక్కలలో వారు సజీవంగా మన మధ్యలో ఉంటారు. వాటిని ఆశ్రయించి జీవించే పశుపక్ష్యాదులు వారి కుటుంబాలను దీవిస్తాయి. ప్రాణం లేకపోయినా వారు ఎందరికో ప్రాణ వాయువును దానం చేస్తారు.

ఈ కార్యక్రమాన్ని ఎవరికి వారు విడిగా నిర్వహించుకోవచ్చు. లేదా గ్రామస్థులందరూ కలిసి "పెద్దల వనం" పేరిట ప్రతి ఇంటి నుంచి ఒక మొక్కను తీసుకువెళ్లి ఏదైనా ఒక చోట ఒక వనాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఆగ్రామానికి పెద్దల పచ్చని దీవెనలు అందుతాయి.

**ఈ కార్యక్రమ నిర్వహణ బాధ్యత :**

గ్రామంలోని యువకులు, యువ జన సంఘాలు గ్రామస్థులు. నీరు పోయడం, రక్షణ ఏర్పాటు చేయడం.

**నాటవలసిన మొక్కలు :**

1. మర్రి 2. రావి 3.జువ్వి 4.మేడి 5.వేప, 6.మారేడు,7.ఇప్ప 8.మామిడి 9. పొగడ 10. కదంబ

## ప్రభుత్వ స్థలాలు - పాఠశాలలు

గ్రామంలో ఉండే పాఠశాలలు, అంగన్‌వాడీ భవనము మరియు గ్రామ సచివాలయాలలో నీడనిచ్చే మొక్కలు నాటినట్లయితే సతత హరిత ప్రాంగణాలుగా మారుతాయి.

**ఈ కార్యక్రమ నిర్వహణ బాధ్యత :**

గ్రామసర్పంచ్ వారి కార్యవర్గం, అంగన్‌వాడి నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు.

**నాటవలసిన మొక్కలు :**

1. వేప 2. గుల్ మొహర్ 3. సిస్సు 4. పెల్టోఫామ్ 5.పొగడ 6.నేరేడు 7. మామిడి 8. కానుగ 9. ఉసిరి



## రైతు వనం

రైతులకు ఆర్థికంగా లాభం చేకూర్చే మొక్కలు నాటుకోవడం. పొలాలతో పాటు వాటి గట్లపైన ఆర్థికంగా లాభసాటియైన మొక్కలు నాటుకున్నట్లయితే వారికి అధిక లాభం చేకూరుతుంది.

**ఈ కార్యక్రమ నిర్వహణ బాధ్యత :** రైతులు

**నాటవలసిన మొక్కలు :**

1. తోటలకు సంబంధించినవి (మామిడి, జామ, బొప్పాయి, దానిమ్మ, నిమ్మ, బత్తాయి)
2. గట్లపైన ( వెదురు, అరటి, కానుగ, మలబార్ వేప, టేకు. గోరింటాకు, కలబంద, సీతాఫల్)





## మహిళా సంఘాలు - విత్తనాలు

పతి గ్రామంలో స్వయం సహాయక బృందాలు ఎంతో చురుకుగా పనిచేస్తున్నాయి. వీరికి కుటుంబ పోషణ కొరకు నెలకు రమారమి 1000/- నుంచి 2000/- ఖర్చవుతుంది. వీరు గనుక రకరకాల కూరగాయలు వారి పెరటిలో పండించుకున్నట్లయితే ఒకరికి ఒకరు కూరగాయల మార్పిడి చేసుకోవడమే కాకుండా ఈ కూరగాయలను విక్రయించి అదనపు ఆదాయం కూడా పొందవచ్చు. సహజ, తాజా కూరగాయలు తినటం ద్వారా మంచి ఆరోగ్యం కూడా పొందవచ్చు.

**ఈ కార్యక్రమ నిర్వహణ బాధ్యత :** మహిళలు

**నాటవలసిన మొక్కలు :**

పాలకూర, చుక్కకూర, గోంగూర, పచ్చిమిర్చి, టమాట, బీర, సొర, చిక్కుడు, కాకర, వంకాయ, బెండకాయ, గోరు చిక్కుడు.

**వీరు ఈ కూరగాయల ద్వారా విత్తన సేకరణ చేసి వాటిని అమ్ముకుని కూడా ఆదాయం పొందవచ్చు.**

# గుట్టలపైన విత్తన బంతులు

పర్యావరణ పరిరక్షణకు ఈ కార్యక్రమం ఒక అద్భుత విధానం. మనుషులు వెళ్ళి మొక్కలు నాటి సంరక్షించలేని ప్రదేశాలలో రకరకాల విత్తనాలతో మట్టిని కలిపి బంతులుగా చేసి ఆయా ప్రాంతాలలో వెదజల్లడం.

ఇలా చేయడం వలన ఆ విత్తనాలు సహజంగా మొలకెత్తి వాతావరణ ప్రతికూల పరిస్థితులను తట్టుకుని నిలబడతాయి. దీనిద్వారా అటవీ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి.

**ఈ కార్యక్రమ నిర్వహణ బాధ్యత :**

గ్రామస్థులందరూ కలిసి ఒక పండగ వాతావరణంలో జరుపుకోవచ్చు. ఈ ప్రయత్నం ద్వారా గ్రామాలను ఇబ్బంది పెడుతున్న కోతుల బెడద నుండి తప్పించుకోవచ్చు. దీనిలో ఎక్కువగా అటవీప్రాంతల రకాల విత్తనాలను ఎంచుకోవాలి.

**నాటవలసిన మొక్కలు :**

మర్రి, రావి, జువ్వి, మేడి, ఇప్ప, వేప, కానుగ, సీతాఫల్, సిస్సు, మద్ది, పనస, అల్లనేరేడు, కుంకుమ, తుమ్మ, ఈత, వెలగ



ఒక్క గ్రామం హరిత గ్రామం కావాలంటే ఇన్ని రకాల ప్రయత్నాలు జరగాలి. అప్పుడు మన గ్రామం పచ్చదనంతో నిండి సకాలంలో వర్షాలు కురిసి అందరం ఆనందంగా ఆయురారోగ్యాలతో ఉంటాము. మనగ్రామం ఎడారిగా మారి నా వర్షాలు రాకపోయినా, అడవులు తగ్గి అక్కడ ఉండాల్సిన వన్యమృగాలు గ్రామంలోకి వచ్చినా...

(మన తోటలోని పండు మన బిడ్డకి తినిపించకుండా) ఎక్కడో రసాయనాలు వేసి పండించిన పండ్లు కూరగాయలు మన బిడ్డలకి తినిపించినా, బడి, గుడి, చెట్లు లేక వెలవెలపోతున్నా బాధ్యత నాది కాదు అనుకోవడం అవివేకం. మన గ్రామాన్ని మనమే మార్చుకుందాం.

**చేయి చేయి కలుపుదాం.**

**పచ్చదనం పెంచుదాం - భూమాతను రక్షించుకుందాం.**

**ఉద్యమంగా కదులుదాం.**

**ఊరంతా మొక్కలు నాటుదాం.!!!**


**Council For Green Revolution**

Banjara Green Colony, Rd.no. # 12, Banjara Hills, Hyderabad - 500 034, Ph. No. 9676957000

Email ID : greenrevolutionap@gmail.com Website : www.cgrindia.org